# ఎలగందల్ టైమ్స్

సంపుటి: 03
సంచిక: 84

ప్రతి అక్షరం ప్రజల కోసం..

తెలుగు దినపత్రిక | కరీంనగర్ | శుక్రవారం 10, అక్టోబర్ 2025




## బిజెపిలో చేరిన విద్యాసంస్థల అధినేత

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** సుల్తానాబాద్ మండలంలోని మియాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ విద్యాసంస్థల అధినేత ఎర్రంశెట్టి మునిందర్ భారతీయ జనతా పార్టీలో చేరారు. గురువారం మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో కరీంనగర్ సాన్వి డిఫెన్స్ అకాడమీ అధినేత మునిందర్ బీజేపీ ప్రధాని నరేంద్రమోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. మునీందర్‌కు జిల్లా పార్టీ అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మునీందర్ మాట్లాడుతూ బిజెపి పార్టీ నిష్ణాతులైన కార్యకర్తలు కలిగిన పార్టీ అని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని భారతదేశం కోరుకుంటుందని రానున్న రోజులలో పార్టీ ప్రతిష్టకు సీనియర్ నాయకుల నాయకత్వంలో పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మీసా అర్జున్ రావు, సీనియర్ నాయకులు గొట్టేముక్కల సురేష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, చౌదరి మహేందర్ యాదవ్, మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, శాతరాజు రమేష్, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, కామణి రాజేంద్రప్రసాద్, వేగోళం శ్రీనివాస్ గౌడ్, వేల్పుల రాజన్న పటేల్, కొమ్ము చిన్న తిరుపతి యాదవ్‌తోపాటు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



4

## స్టోన్ క్రషర్లలో మైనింగ్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

- మెటీరియల్ డిస్పాచ్ రికార్డుల స్వాధీనం
- ఎలగందల్ టైమ్స్ కథనానికి స్పందించిన అధికారులు

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** స్టోన్ క్రషర్ల నిర్వహణపై ఇటీవల ఎలగందల్ టైమ్స్ దినపత్రికలో వచ్చిన వరుస కథనాలకు మైనింగ్ శాఖ అధికారులు స్పందించారు. జిల్లా మైనింగ్ శాఖ అధికారులు గురువారం కొత్తపల్లి మండల పరిధిలో ఉన్న పలు స్టోన్ క్రషర్లపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. నిబంధనల ఉల్లంఘనలు, రికార్డుల నిర్వహణను తనిఖీ చేశారు.

# స్థానిక ఎన్నికలు వాయిదా

**బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే**

**ఆరు వారాలకు విచారణ వాయిదా**

**నైరాశ్యంలో ఆశావహులు**

అనుమానించినట్టే జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడ్డాయి. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ ప్రభుత్వం జీవో 9 జారీ చేస్తూ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది. అయితే బీసీ రిజర్వేషన్ల పెంపుపై వ్యక్తమైన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని హైకోర్టు ఎన్నికలపై స్టే విధించింది. బీసీ రిజర్వేషన్ల పెంపు విషయంలో ఉన్న చట్టబద్ధత, అమలుకు సంబంధించిన పూర్తి ఆధారాలతో నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలంటూ ప్రభుత్వానికి సూచించింది. అదే సమయంలో ప్రభుత్వం దాఖలు చేసే వివరాలపై కౌంటర్ వేసేందుకు మరో రెండు వారాల గడువునిచ్చింది. ఆరు వారాల వరకు విచారణను వాయిదా వేస్తూ ఎన్నికలపై హైకోర్టు స్టే విధించింది. ప్రభుత్వం నిర్వహించిన కులగణన ద్వారా బీసీ జనాభా 57.6 శాతం ఉన్నట్టు తేలినందున అసెంబ్లీలో ఏకగ్రీవం తీర్మానం మేరకే జీవో చేసి ఎన్నికలు వెళ్ళడం జరిగిందన్నారు. బీసీ రాజకీయ వెనుకబాటుతనం ఉన్నందునే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందంటూ ప్రభుత్వం పక్షాన వాదనలు వినిపించారు. అయితే బీసీ రిజర్వేషన్ల పెంపునకు చట్టబద్ధత లేదనే వాదనల నేపథ్యంలో ప్రభుత్వం నుంచి తగిన ఆధారాలను సమర్పించాలంటూ హైకోర్టు స్టే విధించింది.



2

### ఉదయం నుంచి ఉత్కంఠే..

గత నెలలోనే హైకోర్టులో పిటిషన్ వేసినా ఈ నెల 8వ తేదీకి వాయిదా పడింది. బుధవారం బీసీ రిజర్వేషన్ల పెంపు విషయమై తీవ్ర స్థాయిలో వాదోపవాదాలు జరిగినా ఏ నిర్ణయం తీసుకోకుండా గురువారానికి వాయిదా పడింది. అదే సమయంలో గురువారం ఎన్నికల నోటిఫికేషన్ జారీలో భాగంగా నామినేషన్ల దాఖలు మొదలుకానున్నా కూడా హైకోర్టు అభ్యంతరం తెలుపకపోవడం కొత్త చర్చకు దారి తీసింది. ప్రభుత్వం నిబంధనల మేరకే ఎన్నికలు నిర్వహిస్తోందని.. హైకోర్టు అభ్యంతరాలు తెలుపకపోవచ్చంటూ కాంగ్రెస్ వర్గాలు సంబరపడ్డాయి. ఈ మేరకు అభ్యర్థిత్వాల ఖరారు విషయంపై దృష్టిసారించి కసరత్తును వేగవంతం చేసేలో పడ్డారు. అదే సమయంలో హైకోర్టు నిర్ణయం ప్రభుత్వానికి వ్యతిరేకంగా వస్తే ఏం చేయాలనే దానిపై కూడా తర్జనభర్జన పడ్డారు. ఉదయం నుంచే హైకోర్టు పరిసరాల్లోనే పెద్ద సంఖ్యలో బీసీ సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వ ప్రతినిధులు మోహరించారు. అందరి అంచనాలను తారుమారు చేస్తూ హైకోర్టు ఎన్నికల నిర్వహణను తప్పుపడుతూ స్టే విధించడంతో ఇటు ప్రభుత్వం, అటు బీసీ సంఘాలు షాక్ కు గురయ్యాయి.



### నైరాశ్యంలో ఆశావహులు..

సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను తిరస్కరించడం.. బుధవారం హైకోర్టు ఎన్నికల నిర్వహణకు అభ్యంతరం తెలుపకపోవడంతో ఇక ఎన్నికలు జరగడం ఖాయమంటూ భావించిన ఆశావహులందరూ రంగంలోకి దిగారు. నేడోరేపో నామినేషన్ల పర్వాన్ని ఘనంగా చేపట్టేందుకు ఏర్పాట్లు చేపడుతుండగా హైకోర్టు స్టే విధించడంతో ఖంగుతిన్నారు. వారం, పది రోజులుగా ఎన్నికల పేరిట ఖర్చులు పెట్టి తీరా సమయానికి ఎన్నికలు వాయిదా పడటంతో తిరిగి ఎప్పుడు జరుగుతాయోనని ఆందోళన చెందుతున్నారు.

# స్థానిక ఎన్నికలు వాయిదా

## బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే

## ఆరు వారాలకు విచారణ వాయిదా

## నైరాశ్యంలో ఆశావహులు



**(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)** అనుమానించినట్టే జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడ్డాయి. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ ప్రభుత్వం జీవో 9 జారీ చేస్తూ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది. అయితే బీసీ రిజర్వేషన్ల పెంపుపై వ్యక్తమైన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని హైకోర్టు ఎన్నికలపై స్టే విధించింది. బీసీ రిజర్వేషన్ల పెంపు విషయంలో ఉన్న చట్టబద్ధత, అమలుకు సంబంధించిన పూర్తి ఆధారాలతో నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలంటూ ప్రభుత్వానికి సూచించింది. అదే సమయంలో ప్రభుత్వం దాఖలు చేసే వివరాలపై కౌంటర్ వేసేందుకు మరో రెండు వారాల గడువునిచ్చింది. ఆరు వారాల వరకు విచారణను వాయిదా వేస్తూ ఎన్నికలపై హైకోర్టు స్టే విధించింది. ప్రభుత్వం నిర్వహించిన కులగణన ద్వారా బీసీ జనాభా 57.6 శాతం ఉన్నట్టు తేలినందున అసెంబ్లీలో ఏకగ్రీవం తీర్మానం మేరకే జీవో చేసి ఎన్నికలు వెళ్ళడం జరిగిందన్నారు. బీసీ రాజకీయ వెనుకబాటుతనం ఉన్నందునే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందంటూ ప్రభుత్వం పక్షాన వాదనలు వినిపించారు. అయితే బీసీ రిజర్వేషన్ల పెంపునకు చట్టబద్ధత లేదనే వాదనల నేపథ్యంలో ప్రభుత్వం నుంచి తగిన ఆధారాలను సమర్పించాలంటూ హైకోర్టు స్టే విధించింది.

### ఉదయం నుంచి ఉత్కంఠే..

గత నెలలోనే హైకోర్టులో పిటిషన్ వేసినా ఈ నెల 8వ తేదీకి వాయిదా పడింది. బుధవారం బీసీ రిజర్వేషన్ల పెంపు విషయమై తీవ్ర స్థాయిలో వాదోపవాదాలు జరిగినా ఏ నిర్ణయం తీసుకోకుండా గురువారానికి వాయిదా పడింది. అదే సమయంలో గురువారం ఎన్నికల నోటిఫికేషన్ జారీలో భాగంగా నామినేషన్ల దాఖలు మొదలుకానున్నా కూడా హైకోర్టు అభ్యంతరం తెలుపకపోవడం కొత్త చర్చకు దారి తీసింది. ప్రభుత్వం నిబంధనల మేరకే ఎన్నికలు నిర్వహిస్తోంద ని.. హైకోర్టు అభ్యంతరాలు తెలుపకపోవచ్చంటూ కాంగ్రెస్ వర్గాలు సంబరపడ్డాయి. ఈ మేరకు అభ్యర్థిత్వాల ఖరారు విషయంపై దృష్టిసారించి కసరత్తును వేగవంతం చేసేలో పడ్డారు. అదే సమయంలో హైకోర్టు నిర్ణయం ప్రభుత్వానికి వ్యతిరేకంగా వస్తే ఏం చేయాలనే దానిపై కూడా తర్జనభర్జన పడ్డారు. ఉదయం నుంచే హైకోర్టు పరిసరాల్లోనే పెద్ద సంఖ్యలో బీసీ సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వ ప్రతినిధులు మోహరించారు. అందరి అంచనాలను తారుమారు చేస్తూ హైకోర్టు ఎన్నికల నిర్వహణను తప్పుపడుతూ స్టే విధించడంతో ప్రభుత్వం, అటు బీసీ సంఘాలు షాక్‌కు గురయ్యాయి.

### ఎన్నికలకు సర్వం సిద్ధం.. నామినేషన్లు షురూ..

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు జిల్లా అధికార యంత్రాంగం పూర్తి ఏర్పాట్లు చేపట్టింది. ఈ మేరకు గురువారం నుంచి నామినేషన్ల పర్వం కూడా మొదలైంది. ఎన్నికల నిర్వహణపై అనుమానాలు ఉన్నా కూడా తొలి రోజున మూడు నామినేషన్లు దాఖలు కావడం విశేషం. వి.సైదాపూర్ మండల జడ్పీటీసీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ నుంచి లంక దాసరి అరుణ నామినేషన్ దాఖలు చేయగా..శంకరపట్నం మండలం కన్నాపూర్ ఎంపీటీసీ స్థానానికి రెడ్డి కుమార్, అదే మండలం మెట్పల్లి ఎంపీటీసీ స్థానానికి గొట్టె మధు కాంగ్రెస్ పార్టీ నుంచి నామినేషన్లు దాఖలు చేశారు.

### నైరాశ్యంలో ఆశావహులు..

సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను తిరస్కరించడం.. బుధవారం హైకోర్టు ఎన్నికల నిర్వహణకు అభ్యంతరం తెలుపకపోవడంతో ఇక ఎన్నికలు జరగడం ఖాయమంటూ భావించిన ఆశావహులందరూ రంగంలోకి దిగారు. నేడోరేపో నామినేషన్ల పర్వాన్ని ఘనంగా చేపట్టేందుకు ఏర్పాట్లు చేపడుతుండగా హైకోర్టు స్టే విధించడంతో ఖంగుతిన్నారు. వారం, పది రోజులుగా ఎన్నికల పేరిట ఖర్చులు పెట్టి తీరా సమయానికి ఎన్నికలు వాయిదా పడటంతో తిరిగి ఎప్పుడు జరుగుతాయోనని ఆందోళన చెందుతున్నారు.

### రిజర్వేషన్లు మారుతాయా..?

బీసీ రిజర్వేషన్లను 23 నుంచి 42 శాతానికి పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో బీసీ వర్గాల ప్రాతినిధ్యం గణనీయంగా పెరగనున్నదని భావించారు. రానున్న కాలంలో బీసీలదే పైచేయిగా నిలువడం ఖాయమంటూ అంచనాలు వేశారు. ఈ మేరకు పలుచోట్ల బీసీ నేతలు ఎన్నికల బరిలోకి దిగడానికి సన్నాహాలు కూడా మొదలుపెట్టారు. అయితే తాజాగా ఎన్నికలపై హైకోర్టు స్టే ఇవ్వడం.. బీసీ రిజర్వేషన్ల పెంపును ప్రశ్నించడంతో ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీసీ రిజర్వేషన్లు అమలవుతాయా లేదా అన్న అనుమానాలు మొదలయ్యాయి. ఒకవేళ ఎన్నికలు గతంలో మాదిరిగా 23 శాతం బీసీ రిజర్వేషన్లతో నిర్వహిస్తే ప్రస్తుతం ప్రకటించిన రిజర్వేషన్ల స్థానాలు మారే అవకాశం లేకపోలేదని.. అలాంటప్పుడు తమకు అవకాశం లభించడం సాధ్యమేనా అన్న అనుమానాలు కూడా వ్యక్తం చేస్తున్నారు. జనరల్ స్థానాల్లో తప్పనిసరి అయిన చోట తప్ప బీసీలకు కేటాయించే అవకాశాలు తక్కువగా ఉన్నందున ఎన్నికల నిర్వహణ మొదలయ్యే వరకు వేచి చూడక తప్పదని చెబుతున్నారు. దీంతో ఇప్పటి నుంచే ఎన్నికల జోలికి పోకుండా ఉండటమే ఉత్తమమని పలువురు నేతలు అభిప్రాయపడుతున్నారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న రేవంత్

### బిజెపి రాష్ట్ర సీనియర్ నేత కొట్టే మురళి కృష్ణ



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత కొట్టే మురళీకృష్ణ మండిపడ్డారు. గురువారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని ఘాటుగా విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో ఘోర పరాజయం పాలయ్యే అవకాశం ఉందని, ప్రజా వ్యతిరేకత ఎక్కువగా ఉండడంతో రేవంత్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. ముఖ్యంగా బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో కాంగ్రెస్ సర్కార్ పనిచేయడం లేదని, కేవలం కోర్టుల్లో హడావిడి చేస్తూ, అసలు అంశాన్ని పక్కదోవ పట్టించే రాజకీయాలను కాంగ్రెస్ చేస్తుందని ఆయన ఫైర్ అయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో గందరగోళ పరిస్థితులను సృష్టించిన కాంగ్రెస్ పార్టీ ముందు ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల గందరగోళంపై కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇన్చార్జులు నాయకులకే ఎన్నికల నిర్వహణపై అనుమానాలు ఉన్నాయన్నారు. ఎన్నికలు జరగవని వారి పార్టీ క్యాడర్‌కు కాంగ్రెస్ నాయకులే చెప్తున్నారని, కోర్టులో కేసులు వేయించింది కాంగ్రెస్ పార్టీ ఫీజులు చెల్లించింది కాంగ్రెస్ నాయకులే నని ఆయన ఆరోపించారు.

## హైకోర్టు తీర్పు ప్రభుత్వ వైఫల్యం

**డా.వకుళాభరణం కృష్ణమోహన్ రావు**



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు నిలబెట్టడానికి అన్ని అవకాశాలు ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమైన నిర్వాకం కారణంగానే హైకోర్టు స్టే ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చిందని, తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు తీవ్రంగా విమర్శించారు. గురువారం ఆయన రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారాన్ని చేతిలో పెట్టుకుని ఉద్దేశపూర్వక తప్పిదాలతో బీసీలకు అన్యాయం జరిగేలా వ్యవహరించిందని ఆయన ఆరోపించారు. హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరఫున వాదనలు సమగ్రంగా వినిపించలేకపోయిందని, న్యాయమూర్తుల ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వలేకపోయారని ఆయన అభిప్రాయపడ్డారు. మెదటి నుంచే పరిపాలనలో జరుగుతున్న అన్ని తప్పులను ఎత్తి చూపినా, రేవంత్ ప్రభుత్వం వాటిని పట్టించుకోకుండా బీసీల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టిందని ఆయన ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం సుప్రీంకోర్టులో సమర్థవంతంగా వాదించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందా లేదా అన్న ప్రశ్నను ఆయన ముందుకు తెచ్చారు. "బీసీల హక్కులను రక్షించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. ఇకనైనా హైకోర్టులోనూ, సుప్రీంకోర్టులోనూ వాదనలకు సమగ్రంగా సిద్ధం కావాలి. ఇచ్చిన వాగ్దానం నిలబెట్టడానికి ప్రభుత్వం నిజాయితీ కృషి చేయాలి" అని వకుళాభరణం డిమాండ్ చేశారు.

## పారదర్శక పాలన కోసమే సమాచార హక్కు చట్టం

### అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ప్రభుత్వ శాఖలలో పారదర్శకమైన పాలన అందించేందుకే సమాచార హక్కు చట్టం రూపొందించారని అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సమాచార హక్కు చట్టం-2005 అమల్లోకి వచ్చి 20 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో ఈ నెల 5 నుండి 12వ తేదీ వరకూ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాల్లో భాగంగా జిల్లాస్థాయి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ 2005లో అమల్లోకి వచ్చిన సమాచార హక్కు చట్టంతో పాలనలో పారదర్శకత పెరిగిందన్నారు. జవాబుదారీతనం, పారదర్శకంగా పనిచేసేందుకు సమాచార హక్కు చట్టం దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టాన్ని పారదర్శకంగా అమలు చేస్తామని జిల్లా అధికారులు, పిఐవోలు, ఏపీఐవోలతో అడిషనల్ కలెక్టర్ సమక్షంలో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్ ప్రకాష్, ఏవో సుధాకర్, కరీంనగర్ ప్రాంతీయ శిక్షణ కేంద్రం కోఆర్డినేటర్ రాంబాబు, ఈడిఎం శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ కార్యాలయాల పీవోలు, ఏపీఐవోలు, అధికారులు పాల్గొన్నారు.



## ప్రపంచ తపాలా దినోత్సవం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** తపాల సేవలు ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందాయని, ఈ సేవల ద్వారా ఎన్నో అవసరాలు తీరుతాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వేడకగా నిర్వహించినటువంటి ప్రపంచ తపాల దినోత్సవ వేడుకలకు ఆత్మీయ అతిథిగా హాజరై వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో పురాతన కాలం నుండి తపాల సేవలు కొనసాగుతున్నాయని మరియు చాలామందికి అనేక లాభాలు జరుగుతున్నాయని వారు చెప్పారు. వేడుకల సందర్భంగా కొత్తపల్లి లోని తపాలా కార్యాలయాన్ని సందర్శించి సబ్ పోస్ట్ మాస్టర్ సంపత్ కుమార్‌కి, పర్యవేక్షకులకు పోస్టల్ సిబ్బందికి జ్ఞాపికలను ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానసిక సమస్యల పరిష్కారానికి ఫోన్ఇన్

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఏఆర్‌పిపి ఇండియా ఆధ్వర్యంలో మానసిక సమస్యల పరిష్కారానికి ఉచిత ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జాతీయ అధ్యక్షులు డా.అట్ల శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అసోసియేషన్ ఆఫ్ రేహాబిలిటేషన్ సైకాలజిస్ట్ అండ్ ప్రొఫెషనల్స్ ఇండియా ఆధ్వర్యంలో ఉచిత ఫోన్-ఇన్ కార్యక్రమం సాయంత్రం 5.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు నిర్వహించబడుతుంది. మొబైల్ నంబ ర్ 97039 35321 యందు సంప్రదించాలని కోరారు.

# న్యాయవాది రాకేష్ కిషోర్‌పై చర్యలు తీసుకోవాలి

### ప్రజా మిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** సుప్రీంకోర్టు న్యాయవాది రాకేష్ కిషోర్ పై కేంద్ర ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ డిమాండ్ చేశారు. గురువారం ప్రజామిత్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ఖజురహో టెంపుల్ గోడ బయట భాగం మీద తల కొట్టేయబడి ఉన్న విష్ణుమూర్తి విగ్రహానికి మరమ్మత్తులు చేపించాలని సెప్టెంబర్ 15 తేదీన సుప్రీంకోర్టులో చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా కోర్టులో వాదనలకు వచ్చినప్పుడు ఇది యునెస్కో వరల్డ్ హెరిటేజ్,ఆర్కియాలజీ కల్ సర్వే ఆఫ్ ఇండియా పరిధిలోని అంశం ఇందులో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోరాదని అట్టి కేసును కొట్టి వేయడం జరిగిందన్నారు. అప్పటి న్యాయవాది పదేపదే నేను విష్ణుమూర్తి భక్తున్ని అని అనడం వలన న్యాయమూర్తి సిజెఐ గవాయి మరి మీరు ఒకసారి విష్ణుమూర్తికి ప్రార్థన చేయాలని అనడం జరిగిందన్నారు. దానిపై సోషల్ మీడియాలో సిజేఐపై దాడి ఎందుకు చేయకూడదని, ఇతర ఎన్నో రకాలుగా కామెంట్లు చేస్తూ గౌవయ్ కి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో వీడియోలు పెట్టడం జరిగిందన్నారు. రెండు రోజుల తర్వాత సిజెఐ గౌవాయు వివరణ ఇవ్వడం కూడా జరిగిందన్నారు. అంత సమసి పోయిందని అందరూ అనుకున్నారు కానీ 20 రోజుల తర్వాత అక్టోబర్ 6 తేదీన రాకేష్ కిషోర్ అనే మరో న్యాయవాది కోర్టులో బూట్ విసడం జరిగిందన్నారు. ఈ 20 రోజుల కాలంలో భారత దేశంలో జరిగిన కుట్రలు, కుతంత్రాలు ఎవరు చేశారో దేశం అంత తెలుసన్నారు. నేరం జరిగినప్పుడు చట్టాన్ని ఉల్లంఘించినప్పుడు రాకేష్ కిషోర్ అనే న్యాయవాదిపై చట్టపరంగా అన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇక్కడే అర్థమవుతుంది దీని వెనుక కుట్ర దాగి ఉందని అన్నారు. కుట్ర దారులు ఎవరో భారతీయులందరికి అర్థం అయిందన్నారు. సమావేశంలో నాయకులు నల్లాల కనకరాజు, కాడే శంకర్, మద్దెల రాజేందర్, గజ్జల రవీందర్, జక్కుల బాబు, కునమల్ల చంద్రయ్య, లింగంపల్లి కుమార్, సిహెచ్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజు కుటుంబాన్ని పరామర్శించిన చాడ

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కరీంనగర్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు న్యాలపట్ల రాజు మాతృమూర్తి న్యాలపట్ల మల్లవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం గన్నేరువరం మండలం గునుకులకొండాపూర్ గ్రామంలో రాజు నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను సిపిఐ జాతీయ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పరామర్శించారు. మల్లవ్వ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ పులుపుల కొండాపూర్ గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో న్యాలపట్ల మల్లవ్వ పాత్ర ఉందని, గత 40 సంవత్సరాలుగా వారి కుటుంబమంతా సిపిఐకి అండగా ఉంటున్నారని అన్నారు. పరామర్శించిన వారిలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్, జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి, కసిరెడ్డి మణికంఠ రెడ్డి, కరీంనగర్,సిద్దిపేట జిల్లాల సిపిఐ కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకటరెడ్డి, జాగీరు సత్యనారాయణ, నాగెల్లి లక్ష్మారెడ్డి, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సిపిఐ గన్నేరువరం మండల



కార్యదర్శి చొక్కల్ల శ్రీశైలం, జిల్లా కౌన్సిల్ సభ్యులు కాంతాల అంజిరెడ్డి,బూడిద సదాశివ, సీతారాంపూర్ మాజీ సర్పంచ్ గోలీ బాపు రెడ్డి,నవాబు పేట మాజీ ఉప సర్పంచ్ ఎలగందుల రాజయ్య, సిపిఐ మండల నాయకులు మల్లయ్య, శ్రీనివాస్, అంజయ్య తదితరులు ఉన్నారు.

# బీసీలను మరోసారి మోసం చేసిన కాంగ్రెస్

### గుంజపడుగు హరిప్రసాద్ తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు




**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కాంగ్రెస్ పార్టీ లోప భూయిష్టమైన విధానాలతో కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి బీసీలకు చట్టబద్ధంగా రావలసిన 42 శాతం రిజర్వేషన్లు రాకుండా కుట్రలు చేస్తుందని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. చిన్న పిల్లవాడికి కూడా తెలుసు ఇంద్ర సనాని కేసులో 50 శాతానికి మించి రిజర్వేషన్ ఉండకూడదు అని సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఉన్నప్పటికీ అసెంబ్లీలో తీర్మానం చేసిన గవర్నర్ అమోదం పొందితేనే అది చట్టంగా మారుతుంది. ఇవి అన్ని తెలిసి కూడ 42 శాతానికి జీవో ఇస్తున్నట్లుగా ప్రభుత్వం ఒక జీవో విడుదల చేసింది ఈ రోజు న్యాయస్థానం ప్రభుత్వం ఇచ్చిన జీవో మీద స్టే ఇచ్చింది. ఈ ప్రభుత్వానికి మొదటి నుండి కూడ చిత్తశుద్ధి లేదు అనేది కోర్టు నిర్ణయంతో తరలిపోయింది. కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు పోతామని చెప్పినా కాంగ్రెస్ పార్టీ తూతూ మంత్రంగా చర్యలు చేపట్టింది. దీనిపైన కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి ఈ అంశాన్ని తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చిన తరువాత చర్యలు తీసుకుంటే బీసీలకు న్యాయంగా చట్టబద్ధంగా రావలసినటువంటి రిజర్వేషన్ వస్తుంది. కానీ ఇలా కాంగ్రెస్ పార్టీ బీసీ ప్రజలను మోసం చేస్తుంది ఎంతో మంది బిసి నాయకులు మొన్న వచ్చిన రిజర్వేషన్ ద్వారా తమకు పోటీ చేసే అవకాశం వచ్చింది అని ఇప్పటికే ఆర్థికంగా ఖర్చు పెట్టి నెత్తినోరు కొట్టుకుని పరిస్థితికి కాంగ్రెస్ పార్టీ తెచ్చిందన్నారు. బీసీలకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వాలు కోర్టులు కూడా చర్యలు తీసుకోవాలని అప్పుడే రాజ్యాంగం మీద కోర్ట్ మీద ప్రజలకు నమ్మకం కలుగుతుందని అన్నారు.

# స్టోన్ క్రషర్లలో మైనింగ్ అధికారుల తనిఖీలు

- **మెటీరియల్ డిస్పాచ్ రికార్డుల స్వాధీనం**
- **ఎలగందల్ టైమ్స్ కథనానికి స్పందించిన అధికారులు**



**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** స్టోన్ క్రషర్ల నిర్వహణపై ఇటీవల ఎలగందల్ టైమ్స్ దినపత్రికలో వచ్చిన వరుస కథనాలకు మైనింగ్ శాఖ అధికారులు స్పందించారు. జిల్లా మైనింగ్ శాఖ అధికారులు గురువారం కొత్తపల్లి మండల పరిధిలో ఉన్న పలు స్టోన్ క్రషర్లపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. నిబంధనల ఉల్లంఘనలు, రికార్డుల నిర్వహణను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా అధికారులు మొదట రెండు వేర్వేరు స్టోన్ క్రషర్ యూనిట్లలో రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. క్రషర్లలో ఉన్న, స్టాక్ మెటీరియల్కు సంబంధించిన డిస్పాచ్ రికార్డులను మైనింగ్ అధికారులు తమ వెంట తీసుకెళ్లినట్లు సమాచారం. ఈ రికార్డుల ఆధారంగా నిబంధనల మేరకు సరఫరా జరిగిందా లేదా అన్నదానిపై విచారణ జరుగనుంది.

**ఊహించని పరిణామం..**

అనంతరం అధికారులు మరొక క్వారీ వైపు వెళ్లగా అక్కడ ఊహించని పరిణామం ఎదురైంది. మైనింగ్ అధికారులు శ్రీ శివ సాయి క్వారీ ఆవరణలోకి అడుగుపెట్టగానే, క్వారీ నిర్వాహకులు ఆఫీసుకు తాళం వేసి అక్కడి నుండి పరిగెత్తినట్లు సమాచారం. రికార్డులలో తేడాలు, అక్రమ కార్యకలాపాలు ఉన్నాయనే భయంతోనే వారు పారిపోయి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు.

FORTUNE
MEDCARE HOSPITAL
15 Years
Ray of HOPE

కరీంనగర్
సివిల్ హాస్పిటల్ ప్రక్కన